# కృపద్వారా రక్షింపబడడమనగా నేమి?

స్వార్థరహితంగా దేవుని రాజ్యాన్ని వ్యాపింపజేయడానికి తన జీవితాన్ని సమర్పించుకున్న, కీర్తి శేషుడైన ఇరా నార్త్ "ఆశ్చర్యకరమైన కృప" అనే (సంగీతం) పాటను ప్రేమించాడు. "ఆశ్చర్యకరమైన కృప" అని అతడు ప్రారంభించిన బైబిలు తరగతులు ఇరా వ్యక్తిగతంగా కలిసికొనక పోయినా వేలకొలది మందికి వ్యాపించాయి. కాని వారిని అతడు శ్రేష్ఠమైన దేశంలో ఆనందంతో కలిసికొంటాడు.

"ఆశ్చర్యమైన కృప" అనే పాట మూడు శతాబ్దాల గుండ వేనవేల మంది హృదయాలను తాకుతునే వస్తుంది. "గ్రహింపుతో" ఆ మాటలను పాడే ప్రతివాడు తండ్రి హృదయం యొక్క ఔన్నత్యాన్ని చూచి మరల క్రొత్తగా అనుభూతిని చెందుతాడు. పాట ముగించేటప్పటికి ఆరాధికులలో ప్రతి ఒక్కరు తగ్గించుకొని, కృతజ్ఞత కలిగి, ప్రత్యుత్తరమిచ్చేలా ఎక్కువ సమర్పణతో నిలిచియుంటారు.

ఆ పాట యొక్క లేఖికుడైన జాన్ న్యూటన్ ఏడు వయస్సులో తల్లిలేనివాడుగా లండన్‌లో విడిచిపెట్టబడ్డాడు మరియు పదకొండేండ్ల ప్రాయంలో నావికుడయ్యాడు. త్వరలోనే అసభ్యమైనవాడుగా, దూషకుడుగా, సందేహవాదిగా మారిపోయాడు. ఆఫ్రికానుండి ఇంగ్లాండు తిరిగి వస్తున్న ఓడ ప్రయాణంలో, బలీయమైన పెనుగాలి (తుఫాను) నావికులనందరిని అలసి వేసారిపోయేలా, ప్రాణాలమీద ఆశలు వదలుకునేలా చేసింది. ఓడ ఒక చోట నిలిపియుండగా, తన వినాశనాన్ని ఎదుర్కొనడానికి వేచియుండి తన పాప జీవితాన్ని గూర్చి తీవ్రంగా ఆలోచింప మొదలుపెట్టాడు. ఓడ ఎత్తబడగా, అతడు ప్రార్థింప నారంభించాడు. అతడు మారిన మనిషిగా నిలిచాడు.

తిరిగి ఇంగ్లాండులో, న్యూటన్ బైబిలు చదువ నారంభించాడు. తరువాత, ఓడ నావికుడుగా, ఆఫ్రికానుండి చార్ల్‌స్టన్ దక్షణ కరోలినియకు నల్లవారిని ఓడలోని సరకులుగా తీసికొనిపోయే పనికి అప్పగింపబడ్డాడు. ఆలాటి అమానుష్యత్వాన్ని బట్టి అతని స్వభావం క్రుంగిపోయింది. రాజీనామా చేస్తూ ఖండనంతో కూడిన ఉత్తరాన్ని అతడు వ్రాశాడు. ఇంగ్లాండులోని లివర్ పూల్‌లో గుమస్తా ఉద్యోగానికి కుదిరాడు, సంఘానికి వెళ్ల నారంభించాడు. కడకు 39 ఏండ్ల ప్రాయంలో అతడు సువార్త ప్రకటనను ఆరంభించి 43 సంవత్సరాలు కొనసాగించాడు అతని రచనల్లో, రమ్యమైన మాటలుగల ఈ పాట ఉంది:

> ఆశ్చర్యమైన కృప! ఎంత మధురంగా వినిపిస్తుంది!
> నా వంటి నీచుని అది రక్షిస్తుంది!

ఒకనాడు నేను నశించితిని, అయితే యిప్పుడు నేను కనుగొనబడ్డాను;
గ్రుడ్డివాడనై యుంటిని, అయితే, యిప్పుడు చూస్తున్నాను.

భయపడే నా హృదయానికి బోధించింది కృపయే,
మరియు కృప నా భయాలను తొలిగించింది.
ఆ కృప ఎంత ప్రశస్తంగా కన్పించింది
నేను నమ్మిన ఆ తొలి గడియలో!

అనేక అపాయముల, ప్రయాసలు, ఉరులగుండ,
నేను దాటి రానే వచ్చాను.
ఇంతదనుక క్షేమంగా నన్ను తెచ్చింది కృపయే,
మరియు కృప నన్ను యింటికి నడుపుతుంది.

అక్కడ మనం పదివేల సంవత్సరాలు ఉండియున్నప్పుడు,
కాంతివంతమైన సూర్యునివలె ప్రకాశించుతూ,
దేవునికి స్తుతి పాడడానికి మనకు తక్కువ దినాలుండవు
మనం తొలుత ఆరంభించినప్పటికంటే.[1]

82 ఏండ్ల ప్రాయంలో సువార్త ప్రకటనలో కొనసాగుతుండగా హెచ్చరింప బడినప్పుడు న్యూటన్ యిలా బదులిచ్చాడు, "తాను మాట్లాడ గలిగియుండగా పాత ఆఫ్రికా దేశపు దూషకుడు ఆపుతాడా!" తాను ప్రసంగించిన లండన్ చర్చ్ బిల్డింగ్‌లో అమర్చే రాయిమీద అతడొక జ్ఞాపక చిహ్నాన్ని యిలా వ్రాశాడు:

> గుమస్తా అయిన జాన్ న్యూటన్, ఒకప్పుడు నాస్తికుడు, కట్టుబాటులేని వాడు ఆఫ్రికాలోని బానిసల సేవకుడు, మన ప్రభువును రక్షకుడునైన యేసుక్రీస్తు యొక్క మహా కృపను బట్టి భద్రపరచబడి, పునరుద్ధరింపబడి, క్షమింపబడినవాడై, తాను పూర్వము నాశనం చేయగోరిన విశ్వాసాన్ని ప్రకటించడానికి నియమించబడ్డాడు.

## కృప యొక్క ఉదాహరణలు

క్రొత్త నిబంధన పదమైన *agape, charis* కృపతో కలిసి ఉండకపోతే అది నామ సార్థక్యంలేనిదౌతుంది, కృప – అనర్హులకు చేయు ఉపకారం. దేవుని సృష్టియొక్క అనంతమైన సౌందర్యాన్ని, మహత్యాన్ని బట్టి నేను ఆనందిస్తాను. ("భూమ్యాకాశములు"; ఆది1:1), అయితే వాటిని సృజించడానికి దేవుడు నాకు ఏమీ రుణపడి ఉండలేదు. అది ఆయన కృపవలన జరిగించబడిందని గుర్తించాలి. నేను జీవించుతున్న ప్రాణినై ఉన్నందుకు – అవును, దేవుని లోకం యొక్క జీవులలో ప్రధానమైన జీవిని – అయితే జీవాన్ని దానంగా యివ్వడానికి ఆయన రుణపడియుండలేదు. నేను పొందకుండ నేను కలిగియున్నదేమీ? (1 కొరింథీ. 4:7 చూడు). మరలా, "నేనేమైయున్నానో అది దేవుని కృపవలననే అయి యున్నాను" అనే సంగతి నేను గుర్తించాలి (1 కొరింథీ. 15:10).

*Hesedh* అని పాత నిబంధన యొక్క అత్యంత గొప్ప పదం కృపకలిగి యుండకపోతే అది ఒట్టి గుల్లైయుంటుంది. ప్రాథమికంగా, *hesedh* అంటే "ఒంగు, చూచుకొను"

అని అర్థం. పాపభరితుడైన తలదించుకొని కోపంతో నిండుకొనిన కయీనును సృష్టి పనులలో తీరికలేని దేవుడు అతని అవిధేయతను బట్టి అలక్ష్యం చేసేవాడే! కృపకలిగి, శ్రద్ధచూపినవాడై తండ్రియొక్క స్వభావంతో అతనితో మాట్లాడడానికి ఆయన భూమిమీదికి దిగి వచ్చాడు. ఏదియెలాగున్నా, కృప హక్కులన్నిటిని దాటి వెళ్లుతుంది. ఒక వ్యక్తితో వ్యక్తిగతమైన పనిని జరిగించేలా పరలోకమునుండి తండ్రిని కదిలించినది ఆయన కృపయే. "తండ్రి తన కుమారుల యెడల జాలిపడునట్లు యెహోవా తనయందు భయభక్తులు గలవారి యెడల జాలిపడును. మనము నిర్మింపబడిన రీతి ఆయనకు తెలిసేయున్నది మనము మంటివారమని ఆయన జ్ఞాపకము చేసికొనుచున్నాడు" (కీర్తన. 103:13, 14).

పాత, క్రొత్త నిబంధనలలో దేవుని యొక్క ఇష్టము ఒక్కటే అయ్యున్నందున ("యెహోవానైన నేను మార్పులేనివాడను ..."; మలాకీ 3:6), లూకా 15లో తప్పిపోయిన కుమారుని ఉపమానంలో తన్ను క్రొత్త నిబంధన చిత్రించితే ఆశ్చర్యపోవలసిన అవసరం లేదు. మురికిగా ఉన్న, హీనమైన, పాదరక్షలులేని, పాపభరితుడగు కుమారుని మెడమీద పడి గాఢంగా ముద్దుపెట్టుకొనడానికి దయచే కదిలింపబడి పరుగెత్తుకొని వచ్చిన తండ్రిలా ఆయన చూపించబడ్డాడు. (20వ వచనంలో గ్రీకు పదానికి "ఎంతో" అర్థముంది). కఠినమైన న్యాయము ఎన్నడు వొంగదు కాని కృప వొంగుతుంది.

కృపయొక్క శరీరయుక్తమైన వ్యక్తీకరణ యేసే. ఆయన "యెరూషలేము వెళ్ల నభిముఖముగలవాడై"; ఆయన అవమానము నిర్లక్ష్యపెట్టి సిలువను సహించి, "తండ్రీ, వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించుము" అని తనను చంపు వారి కొరకు ఆయన ప్రార్థించాడు (లూకా 9:51; 23:34; హెబ్రీ. 12:2). సిలువయొక్క కరముల క్రింద చీకటిలో ప్రతి ఒక్కరు కొంత కాలం గడపాలి (యోహాను 19:25-27లోని నలుగురు ప్రజలవలె). అలాటి ఎదుర్కోలు తరువాత, కల్వరి వద్ద దేవుడు సకల జనుల మీద ఒక నిబంధనను విధిస్తున్నాడు, పాపులు రక్తంచే ముద్రింపబడిన నిబంధనలో దేవునితో "సామంత రాజు సంధిని" అంగీకరిస్తున్నట్టు అతడు చెప్పకూడదు. దానికి బదులు, సర్వకృపానిధియగు దేవుడు అధికార పూర్వకంగా పట్టుదలతో పాపులను తన కుమారులు కావాలని వేడుకుంటాడు. "మనము దేవుని పిల్లలమని పిలువబడునట్లు తండ్రి మనకెట్టి ప్రేమ ననుగ్రహించెనో చూడుడి; మనము దేవుని పిల్లలమే. ఈ హేతువుచేత లోకము మనలను ఎరుగదు, ఏలయనగా అది ఆయనను ఎరుగలేదు" (1 యోహాను 3:1).

"వారిని సహోదరులని పిలుచుటకు ఆయన సిగ్గుపడక" (హెబ్రీ. 2:11), ఆయన రక్తంవలన పాపులు తమ్మును తాము శుద్ధీకరించుకొమ్మని బతిమాలుతున్న అన్నవలె సిలువ సందేశాన్ని వినేవారు యేసును వీక్షించాలి. వారి పాపములు రక్తమువలె ఎర్రనివైనను, అవి కెంపువలె ఎర్రనివైనను, హృదయాంతరంగములోనుండి వారిలా పాడగలరు:

యేసు యొక్క అద్భుతమైన కృప,

నా సకల పాపములకన్న గొప్పది;
నా నాలుక దానిని ఎలా వర్ణిస్తుంది?
ఆయన స్తుతి ఎక్కడ ఆరంభంకానున్నది?
నా భారము తొలగించి,
నా ఆత్మను స్వేచ్ఛగా నిలిపింది;
ఎందుకంటే అద్భుతమైన యేసు కృప నన్ను చేరుకొంది.
అద్భుతమైన సాటిలేని యేసు కృప,
పొర్లుతున్న బలమైన సముద్రము కన్న లోతైనది
నా అతిక్రమముల పరిమితి కన్న విశాలమైనది
నా పాపము అవమాన మంతటికంటె గొప్పది.
ఆహా యేసుయొక్క ప్రశస్తమైన నామమును ఘనపరచు
ఆయన నామమును సన్నుతించు![2]

## కృప దుర్వినియోగం చేయబడింది

### క్రియల రక్షణా?

కృపకు యోగ్యతా క్రియలను చేర్చి, మానవ క్రియలు రక్షణ తెస్తుందని తలంచుతూ కొందరు కృపయొక్క సువాసనగల పుష్ప దళాలను నలిపివేస్తుంటారు. కథోలిక్‌వారికి అధికార పూర్వకమైన "యోగ్యతా నిధి" ఒకటి ఉంటుంది. చెడ్డ క్రియలను చక్క చేయడానికి మంచి క్రియలను అక్కడ నిల్వయుంచవచ్చు – దాన్నిబట్టి "పర్గెటొరి"లో ఒకని నివాస కాలం తక్కువ చేయబడుతుందట. తీర్థయాత్రలు మరియు సంస్కారాలు నమ్మకమైన కథోలిక్ వారికి "కృపను ప్రసాదిస్తాయట." వీటికి వ్యతిరేకంగా కృపచేత రక్షింపబడడానికి క్రొత్త నిబంధన యోగ్యతా కార్యాలను జతచేయ నిషేధిస్తుంది. "అది కృపచేతనైన యెడల ఇకను క్రియల మూలమైనది కాదు; కానియెడల కృప ఇకను కృప కాకపోవును" (రోమా 11:6).

ఒక కోణంనుండి చూస్తే, మీ సొంత రక్షణను "కొనసాగించు కోవాలి" (ఫిలిప్పీ. 2:12); మరొక కోణంలో, పరలోకానికి తన మార్గంలో వెళ్లడం అసాధ్యం. "అటువలె మీరును మీకు ఆజ్ఞాపింపబడినవన్నియు చేసిన తరువాత – మేము నిష్ప్రయోజకులమైన దాసులము, మేము చేయవలసినవే చేసియున్నామని చెప్పుడనెను" (లూకా 17:10).

నా చేతుల ప్రయాస కాదు
చట్టం కోరేదాన్ని నెరవేర్చగలదేది;
నా ఆసక్తి ఏ విశ్రాంతిని ఎరుగకున్నా,
నా కన్నీరు ఎల్లప్పుడు కారుతున్నా,
అంతయు పాపానికి ప్రాయశ్చిత్తము చేయలేదు,
నీవు మరియు నీవు మాత్రమే రక్షించాలి.[3]

### కృప మాత్రమేనా?

దేవుని కృపయొక్క రక్షించు శక్తి ఎంత ప్రత్యేకమైనదైనా, దేవుని కృపను సద్వినియోగం చేసికొనడానికి క్రియలు అవసరమైయుంటాయి. రక్షణ కృపవలన మాత్రమేనని బైబిలు

బోధించుతున్నట్టయితే, "దేవుని కృపవలన" యేసు ప్రతి మనిషి కొరకు మరణం రుచి చూచినందున (హెబ్రీ. 2:9) ఎవరూ నశించిపోకూడదు. అయితే, కృపలో మానవ ప్రత్యుత్తరం కలిసి పనిచేయాలి. హాగరు కొరకు దేవుని కృప ఒక నీటి ఊటను తెరిచింది, అయితే ఒకానొక కార్యం చేయాలి లేకుంటే దప్పికతో ఆమె చస్తుంది: ఆమె "వెళ్లి ఆ తిత్తిని నీళ్లతో నింపి ..." (ఆది. 21:19).

ఎర్ర సముద్రాన్ని తెరచిన దేవుని యొక్క కృపాకార్యం మాత్రమే ఇశ్రాయేలీయులను విడిపించేది లేక తప్పించేది కాదు. వారు కొంత నడువ వలసియుంటుంది. అయితే ఫరో చేతినుండి రక్షింపబడింది తన క్రియవలనని ఎవడును తలంచలేదు. "మీరు విశ్వాసముద్వారా కృపచేతనే రక్షింపబడియున్నారు; ఇది మీవలన కలిగినది కాదు, దేవుని వరమే. అది క్రియలవలన కలిగినదికాదు గనుక ఎవడును అతిశయపడ వీలులేదు" అని వారు పాడగలిగియుండేవారే (ఎఫెసీ. 2:8, 9).

నేడు పాపి బాప్తిస్మపు నీటినుండి బయటికి వచ్చినప్పుడు అలాగే ఉంటుంది; తాను సాధించిన క్రియలవలన రక్షణ సంపాదించుకొన్నట్టు తన్ను తాను మెచ్చుకోడు. కృపచేతనే తప్ప తన ఏ స్వంత క్రియలవలనను తాను నీతిమంతుడుగా తీర్చబడలేదని అతనికి తెలుసు (తీతు 3:5-7). అవిధేయుని కృప ఎన్నడును సమర్థించదు లేక నీతిమంతునిగా తీర్చదు (యోహాను 3:36; హెబ్రీ. 5:9).

**బాప్తిస్మం తదుపరి కృపయా?**

క్రొత్త నిబంధనలో బాప్తిస్మాన్ని మించి క్రైస్తవుని మీద విధిగానున్న ఏ నిర్బంధం లేదని చెప్పి కొందరు ప్రసంగీకులు కృపను అపార్థం చేస్తున్నారు. అపొస్తలుల కార్యగ్రంథం తరువాత ఉన్నదంతా "ప్రేమ లేఖల సముదాయమే; కృపయే సమస్తాన్ని చక్కదిద్దుద్ది" అని వారు నొక్కి చెప్తుతారు. "చట్టము" లేక నియమము అనే మాటను వారు తప్పుగా భావిస్తారు, ప్రతి యుగంలోను నియమము లేక చట్టమున్న సంగతిని వారు గుర్తించరు (ఆది. 18:19; కీర్తన. 119:97; రోమా 8:2). అది పరిశుద్ధమైనది, న్యాయమైనది, మంచిది (రోమా 7:12). నియమం ద్వారా కృప పని చేస్తుందన్న విషయాన్ని వారు గ్రహించ తప్పిపోయారు (తీతు 2:11-15).

రోమా 6:14, గలతీ. 5:18లో ఉన్న "ధర్మశాస్త్రం"[4] యొక్క వారి దుర్వినియోగం క్రైస్తవులు క్రీస్తు నియమం (ధర్మశాస్త్రం) క్రింద ఉన్నారని బోధించే అనేక క్రొత్త నిబంధన వచనాలకు పరస్పర విరుద్ధంగా ఉండేలా వారిని నడిపించింది (యెషయా 2:1-4; యిర్మీయా 31:31-34; రోమా 3:27; 8:2; 1 కొరింథీ. 9:21; గలతీ. 6:2; యాకోబు 2:12). పాత నిబంధన "వ్రాత రూపకమైన చట్టం" అని ఈ ప్రసంగీకులు ఖండిస్తారు. క్రైస్తవులు దానినుండి విడుదల పొందారని చెప్తుతారు. "ప్రేమ కలిగి యుండుట ధర్మశాస్త్రమును నెరవేర్చుటయే" గనుక (రోమా 13:10; గలతీ. 5:14 చూడు), క్రైస్తవులకు ప్రేమ తప్ప ధర్మశాస్త్రం లేదని వారంటారు. అలాటిది "వ్రాతరూపకమైన" చట్టంలో లేదు. వారికున్న ఈ సిద్ధాంతంలో, ఈ మనుష్యులు బాప్తిస్మం, ప్రభురాత్రి భోజనం అనే

వాటిమీద దృఢముగా ఉపదేశించలేరు, ఎందుకంటే "ప్రేమ" అనే పదంలో ఈ అంశాలు యిమడ్చబడలేదు.

తార్కికంగా ఈ ప్రసంగీకులు ప్రేమ – నీతి బోధకులతో జతకూడారు. ప్రేమ అనేది ఉద్దేశం కలిగించినప్పుడు – ఏ కార్యము చెడ్డది కాదు – అది గర్భ విచ్ఛిన్నమేగాని, లేక కనికరంగా చంపడమేగాని దానంతట అదే తప్పుగా ఏదియు భావింపబడకూడదు. "సంపూర్ణమైనవి ఏవియు లేవు" అని జూలియన్ హక్స్లే అన్నాడు. పరిస్థితులు మారేకొద్ది, నైతిక తీర్మానాలు సయితం మారిపోతాయి. "నీవు మంచిగా ఫీలైతే, దాన్ని చేయి," అని డా. హార్వే కాక్స్ అన్నాడు. ఈలాటి ఆలోచన, పురుష సంయోగాన్ని గాని, కామవికార యుక్తమైన నడవడినిగాని ఖండించలేదు; "వ్యభిచారము," "జారత్వము," "పాపము" అనే మాటలను అది గుర్తించదు. "లైంగిక సంబంధమనేది నైతిక ప్రశ్నయే కాదు" "సాంఘీకంగా అది చేయ సాధ్యమా, అది వ్యక్తిగతంగా ఆరోగ్యకరమైనదా ప్రతిఫలమిచ్చేదా, మానవ జీవితాన్ని మెరుగుపరచేదా?" అనేదే న్యాయాన్ని నిర్ణయించే ప్రమాణమై ఉండాలని మియామి మనోతత్వ శాస్త్రవేత్తయైన గ్రాన్‌విల్లే ఫిషర్ అన్నాడు. ఈ విధంగా ప్రేమ, కృప అనే పరిశుద్ధమైన బోధలు కామలోలతను సంపూర్ణమైన అవినీతిని కప్పిపుచ్చడానికి దుర్వినియోగం చేయబడుతుంది.

నిజంగా, క్రైస్తవులకు వ్రాయబడిన చట్టం ఉంది: అది క్రొత్త నిబంధన. దేవుని ఎరుగుదునని చెప్పుకొని ఆయన ఆజ్ఞలను గైకొననివాడు "అబద్ధికుడు" (1 యోహాను 2:4) – ఆయన ఆజ్ఞలన్నియు క్రొత్త నిబంధనలో గాక ఎక్కడను వ్రాయబడియుండలేదు (మత్తయి 10:40; లూకా 10:16; యోహాను 16:13). సరియైన ఆలోచనగల వ్యక్తి లోపల నాటబడిన వాక్యాన్ని సాత్వికముతో (యాకోబు 1:21) తన నైతిక మార్గదర్శిగా అంగీకరిస్తాడు. అది లేకుండ అతడు ఎటుపడితే అటు కొట్టుకొనిపోతాడు.

సరిగా అర్థం చేసికొంటే, ఆగస్టీన్ యొక్క మాటలు నిజమైనవి, రమ్యమైనవి కూడా: "ప్రేమించి నీ యిష్టమైన దాన్ని జరిగించు." ప్రేమ నైతిక వాదులు ప్రసంగికులు అతని మాటలను వ్రాయబడిన ధర్మము లేకుండ అర్థం చేసికోలేరు. ఆగస్టీన్ హెచ్చించిన ప్రాథమికమైన ఒకటే అయ్యున్న ప్రేమ దేవుని ప్రేమించడంతో ఆరంభమై బైబిలును గౌరవించడంతో ముగించుతుంది. అతని ఆలోచన ప్రకారం, ఒకడు దేవుని ప్రేమించ వలసినట్టు ప్రేమించినట్టయితే, అట్టివాడు దేవుని ఆజ్ఞలన్నిటిని గౌరవిస్తాడు. ఒకడు అత్యున్నతమైన ప్రేమపై దృష్టిని కేంద్రీకరించినట్టయితే, అప్పుడు దేవుడు అనుమతించున దంతయు జరిగించడానికి అతడు యిష్టపడతాడు; దేవుడు ఖండించిన దేనినైనను చేయడానికి అతడు నిరాకరిస్తాడు. దేవుని చిత్తమే క్రైస్తవుని ఇష్టమైయుంటుంది. ఒకడు నిజంగా దేవుని ప్రేమించినట్టయితే, దేవునికి సంపూర్ణంగా లోబడడమే అతని యిష్టమై ఉంటుంది. క్రీస్తే అతనికి "సర్వమై"యుంటాడు (కొలస్సీ. 3:11), ఎందుకంటే "ప్రాచీన స్వభావము" ఆయనతో కూడా సిలువవేయబడినదై (రోమా 6:6; ఎఫెసీ. 4:22), అతని "జీవము క్రీస్తుతో కూడా దేవునియందు దాచబడియున్నది" (కొలస్సీ. 3:3). తన్ను సంపూర్ణంగా ఆవరించడానికి యిష్టపూర్వకంగా అతడు దేవునికి అప్పగించుకున్నాడు. "నీయందు వాటికి విశ్రాంతి దొరుకు పర్యంతం ఆత్మలు విశ్రమింపకయే ఉన్నాయి." ఆ

గ్రహింపుతో, ఒకడు దేవుని ప్రేమించినట్టయితే, తనకు ఏది యిష్టమో అడుగవచ్చుననేది రమ్యముగా సత్యమైయుంటుంది.

**పాపాలు ఒప్పుకో పనిలేదా?**

ఉచితమైన దేవుని కృప ఎంత లోతు, ఎంత వెడల్పైనదంటే, క్రైస్తవుడు తన పాపాలను ఒప్పుకోకూడదు, అతడలా ఒప్పుకుంటే, దేవుని యొక్క కృపను తగినంతగా అతడు నమ్మనట్లు చూపుతున్నాడని కొందరంటారు. ఒక ప్రసంగీకుడు యిలా వ్రాశాడు:

> యేసు రక్తమువలన పాపక్షమాపణ పొందడానికి ఒకడు చట్టబద్ధమైన ఒప్పుకోలు విధానాన్ని మొదటి యోహాను 1:9 బోధించడం లేదు ... మనం పాపులమనే వాస్తవాన్ని మనం అంగీకరించాలని ఆ లేఖన భాగం బోధిస్తున్నట్టు నేను నమ్ముతాను. ("అదే విషయం చెప్పడానికి" లేక "అంగీకరించడానికి" *homologeo* అనే గ్రీకు యొక్క తర్జుమా "ఒప్పుకొను" అనేది) మనం పాపులమని దేవునితో అంగీకరిస్తాం.

పాపములను ఒప్పుకొనడంలో ఈ మనుష్యుని యొక్క అయిష్టత *homologeo* అనే పదాన్ని అపార్థం చేసేలా అతన్ని నడిపించింది. ఆ పదాన్ని ప్రామాణికమైన గ్రీకు – "ఏకీభవించు" అనే భావంతో ఉపయోగించింది, అయితే క్రొత్త నిబంధన యొక్క ఏ లేఖికుడును దానిని అలా ఉపయోగించలేదు. "నేను మిమ్మును ఎన్నడును ఎరుగను" అని మత్తయి 7:23లో ప్రభువైన యేసు ఆ మాటలను వినియోగించినప్పుడు ఆయన మనస్సులో దానికి వ్యతిరేకమైన భావముంది: యోహాను 12:42లో అధికారులు యేసునందు విశ్వాసముంచిరి గాని ఏకీభవించలేదు (*homologeo*) అని అంటే అర్థం లేని మాటలుగా ఉంటాయి. దీనికి ప్రధానమైన క్రొత్త నిబంధన భావం "ఒప్పుకొనడం, గుర్తించడం" – క్రీస్తును ఒప్పుకొన్నప్పటివలె (రోమా 10:9; 1 తిమోతి 6:12; 1 యోహాను 2:23; 4:15), మరియు ఒకడు పాపములను ఒప్పుకొన్నప్పటివలె (మత్తయి 3:6; యాకోబు 5:16; 1 యోహాను 1:9).

ఒక క్రైస్తవునికి మారుమనస్సుతో కూడిన విశ్వాసపూరితమైన స్వభావం ఉన్నంత కాలం పాపక్షమాపణ దానంతట అదే జరుగుతుందని స్థిరపరచడం, కృపను దుర్వినియోగం చేసే మరొక విధానమైయుంది. అలాటి సిద్ధాంతం, "మనం మన పాపములను ఒప్పుకొనని యెడల" అని యోహాను చెప్తున్న స్పష్టమైన భావాన్ని వ్యతిరేకించడం మాత్రమే గాక (1 యోహాను 1:9), సొలొమోను జ్ఞానంతో కూడా అది సంఘర్షిస్తుంది: "అతిక్రమములను దాచిపెట్టువాడు వర్ధిల్లడు వాటిని ఒప్పుకొని విడిచిపెట్టువాడు కనికరము పొందును" (సామెతలు 28:13).

క్రైస్తవుని యొక్క పాపక్షమాపణ ఏ ఒప్పుకోలు లేకుండ దానంతట అదే జరుగుతుందని చెప్ప ప్రయత్నించేవారు సామెతలు 28:13; 1 యోహాను 1:9లతో వివాదించడం మాత్రమే కాదు, "మా పాపములను క్షమించుము" అన్న లూకా 11:4తో కూడా వివాదిస్తుంది. "ఆదర్శమైన ప్రార్థనలో పాపక్షమాపణ యితరులను మనం ఎలా

క్షమించామో అనేదాని మీద ఆధారపడిందని చెప్పి," ప్రభువు యొక్క ఆ ప్రతిపాదనను వారు తప్పించుచుతారు. ఆ సంబంధం ఉంది, కాని యితరులకు ప్రసాదింపబడే క్షమాపణ దానంతట అదే జరిగేది కాదు. అయితే, "అతడు నీ మాట వినిన యెడల" (మత్తయి 18:15) మరియు "అతడు మారుమనస్సు పొందినట్లయితే" (లూకా 17:3) అనే షరత్తుల మీద అది ఆధారపడియుంటుంది. ఈలాటి షరత్తులు తప్పులను ఒప్పుకొనడాన్ని సూచిస్తుంది.

**పాపములు ఆరోపింపబడవు**

పాపములు ఒప్పుకునే క్రైస్తవునికి కృప అంటే ఏమో తెలియదు అనే తలంపు దిగ్భ్రమ కలిగిస్తుంది! అంతకంటె యింకను దిగ్భ్రమ కలిగించేది – అసలు యింతకు పాపాలు ఆరోపించబడవు అనే ఉపదేశం. ఆ భావన మనం ముందుగా చర్చించిన దానిని అనవసరమైనదానిగా చేస్తుంది. ఒక క్రైస్తవునికి తాను చేసిన పాపాలు ఆరోపింపబడక పోయినట్లయితే, క్షమాపణను గూర్చి మాట్లాడడమే అర్థరహితమౌతుంది. నిజం కాని సమాచారం అందింపబడిన ఒక సువార్తికుడు యిలా వ్రాశాడు: "ఎవని పాపము అతనికి ఆరోపింపబడలేదో ఆ మనిషి (దేవుని బిడ్డ)ని గూర్చి రోమా 4:8 పలికింది. అవును, క్రైస్తవులు ఆ కృపలోనే నిలిచియున్నారని నేను నమ్ముతున్నా."

ఈ సహోదరుడు రోమా 4:8ని అర్థం చేసికోలేదు. పౌలు కీర్తన. 32:1, 2ఎ నుండి కోట్ చేస్తున్నాడు: "తన అతిక్రమములకు పరిహారమునొందినవాడు తన పాపమునకు ప్రాయశ్చిత్తము నొందినవాడు ధన్యుడు. యెహోవాచేత నిర్దోషి అని యెంచబడినవాడు ... ధన్యుడు!" పాపము తనపై నేరంగా మోపబడిన దావీదును ఈ వచనాలు వర్ణిస్తాయి (2 సమూ. 12:13); అయితే తరువాత క్షమింపబడ్డాడు. అయినా, "నేను పాపము చేసితినని" (2 సమూ. 12:13), "నా దోషమును కప్పుకొనక నీ యెదుట నా పాపమును ఒప్పుకొంటిని" అని దావీదు అనేవరకు క్షమింపబడినట్టు లేదు (కీర్తన. 32:5). ఈ విధంగా ఒక మనుష్యుడు తన పాపమును (1 యోహాను 1:9లో వలె) ఒప్పుకొన్నప్పుడే రోమా 4:8 సరిగా వర్తిస్తుంది. తన పాపమును ఒప్పుకొననివాడు దాచిపెట్టువాడై "వర్ధిల్లనివాడై"యుంటాడు (సామెతలు 28:13లో వలె). దేవుడు పక్షపాతి కాడు. ఒకడు పాపము చేసినప్పుడు అది ఆరోపింపబడక మినహాయించబడే వాడెవడును లేడు. (దేవుని ఆజ్ఞాతిక్రమము పాపం; 1 యోహాను 3:4); తన పాపాన్ని ఒప్పుకున్న ఏ క్రైస్తవునికి విరోధంగాను అది నేరంగా ఎంచబడదు.

**పరిమితుడైన నరుడు కృపకు హద్దు నియమించ గర్వించునా?**

కృప ఏది కప్పుతుందో ఏది కప్పదో ఎవనికిని చాలినంత తెలియదని వాదింపబడింది. ఈలాటి సెంటిమెంట్ (అభిప్రాయం) క్రైస్తవ ఆరాధనలో వాద్యసంగీతం వినియోగించ డానికి, పరిశుద్ధమైన నీటిని సమర్థించడానికి, ధూపం వేయడానికి, పురుష సంయోగాన్ని, మరి యిక దేనినైనా అంగీకరించడానికి ఉపయోగించబడుతుంది! బైబిలు చదవడంవలన,

దేవుని కృప దేన్ని కప్పుతుందో, దేన్ని కప్పదో మనం తెలిసికోగలం: ఒప్పుకున్న పాపాలన్నీ కప్పబడతాయ్ (1 యోహాను 1:9), ఒప్పుకోనివి కప్పబడవు.

ఎరుగకయే ఒకడు పాపము చేసినప్పుడు ఏమి జరుగుతుంది? చట్టాన్ని ఎరుగక పోవడం సాకు కానేరదు (లేవీయ. 5:17), అయితే తెలియక అవిశ్వాసమువలన పాపం చేసినట్లయితే తక్కువ దెబ్బలు తగులుతాయి (లూకా 12:47, 48; 1 తిమోతి 1:13). "సత్యాన్ని ఎరుగు" నిమిత్తం (యోహాను 8:32) బుద్ధిగలవాడు అనుదినం లేఖనాలను పరీక్షిస్తాడు (అపొ. 17:11), "నేను రహస్యముగా చేసిన తప్పులు క్షమించి నన్ను నిర్దోషినిగా తీర్చుము" (కీర్తన. 19:12) అని బుద్ధి పూర్వకముకాని పాపములను మన్నించమని అతడు వేడుకొంటాడు. పాపం లేకుండా జీవించడానికి అతడు నిర్విరామ కృషి చేస్తాడు (1 యోహాను 3:9).

## ముగింపు

సంఘంలో ఉన్నా లేక సంఘం వెలుపలనున్నా, దేవుని కృప అవిధేయతను కప్పుతుందని ఉపదేశించడం లేఖనాలను అపార్థం చేయడమే ఔతుంది. సువార్తకు లోబడి తన తప్పిదములను ఒప్పుకొంటూ కొనసాగే క్రైస్తవుడు – తనను కప్పి ఎడబాయని శక్తిగాను, దీవెనగాను ఉన్న రక్షకుని కృపకు – ఎంత కృతజ్ఞతగలవాడై ఉండాలి!

ప్రేమగల మన ప్రభువు యొక్క అద్భుతమైన కృప,
మన పాపమును దోషారోపణను అధిగమించిన కృప,
అదిగో ఆ కల్వరి కొండపైనుండి కుమ్మరింపబడింది,
గొర్రెపిల్ల యొక్క రక్తము ఒలికింపబడినది అక్కడనే.

కళంకము మనము దాచలేనంత నలుపైనది,
దాన్ని కడిగివేయడానికి పనికి వచ్చునదేది?
అదిగో! అక్కడ ఎర్రని ధార ప్రవహిస్తుంది:
నేడు నీవు హిమముకంటెను తెలుపుకాగలవు.

అద్భుతమైన, అనంతమైన, సాటిలేని కృప,
నమ్మువారందరిపై ఉచితంగా పోయబడుతుంది;
ఆయన వదనమును చూడ నపేక్షించు నీవు,
ఈ క్షణమందే నీవు ఆయన కృపను పొందుదువా?

కృప, కృప, దేవుని కృప,
క్షమించి అంతరంగమును శుద్ధీకరించు కృప;
కృప, కృప, దేవుని కృప.
మన అందరి పాపములకన్న గొప్పదైన కృప.[5]

పాట్ ఫ్లానిగల్ అన్నట్టు, "మనం దేనికి అపాత్రులమో దానిని పొందడం కృప. మనం పొందదగిన దానిని పొందక పోవడం – కనికరం."

సూచనలు

[1]John Newton, "Amazing Grace," *Songs of Faith and Praise*, comp. and ed. Alton H. Howard (West Monroe, La.: Howard Publishing Co., 1994). [2]Haldor Lillenas, "Wonderful Grace of Jesus," *Songs of Faith and Praise,* comp. and ed. Alton H. Howard (West Monroe, La.: Howard Publishing Co., 1994). [3]A.M. Toplady, "Rock of Ages." Copyright 1993 by Howard Publishing Co., Inc. All Rights Reserved. International Copyright Secured. [4]The word "anarthrous" simply refers to a word which has no article. In other words, "anarthrous law" is a reference to "law" in general, as opposed to "*the* law." [5]Julia H. Johnston, "Grace Greater Than Our Sin," *Songs of Faith and Praise,* comp. and ed. Alton H. Howard (West Monroe, La.: Howard Publishing Co., 1994).